ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.09.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రపంచ స్థాయి పట్టణ మౌలిక సదుపాయాలను పొందుతుందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. మొట్ట మొదటి 2025 WAVES సదస్సు భారత్ ను ప్రపంచానికే సృజనాత్మక శక్తి కేంద్రంగా నిలిపేందుకు సిద్ధం అవుతోందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
3. భారత అంతరిక్ష కార్యక్రమం ఏ ఇతర దేశం సాధించలేని విధంగా - స్థిరమైన పురోగతిని సాధించిందని ఇస్రో చైర్మన్ - డాక్టర్ వి. నారాయణన్ అన్నారు.
4. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి కొనసాగింపుగా హమాస్ ముగ్గురు ఇజ్రాయిల్ బందీలను విడుదల చేయడంతో ప్రతిగా ఇజ్రాయిల్ పెద్ద సంఖ్యలో పాలస్తీనా ఖైదీల విడుదల ప్రారంభించింది.

--------------------

**FUR REV PM BJP ADDRESS**

ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రపంచ స్థాయి పట్టణ మౌలిక సదుపాయాలను పొందుతుందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. న్యూఢిల్లీలోని బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ ఎన్డీఏ అంటే - మంచి పాలన, అభివృద్ధి అన్నారు. ఇప్పటి యువత - మొదటిసారి ఢిల్లీలో మంచి

బిజెపి పాలనను చూస్తుందని అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు - బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని సూచిస్తున్నాయని మోదీ అన్నారు. ఢిల్లీ కేవలం ఒక నగరం మాత్రమే కాదని 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' అనే ఆలోచనను నిజం చేసే మినీ భారత్ అన్నారు. బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించినందుకు మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా ఓటర్లు బిజెపికి కవచంగా మారారని, వారికి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తాము నెరవేరుస్తామని అన్నారు. ఢిల్లీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి తమపై నమ్మకాన్ని ఉంచినందుకు ఢిల్లీ ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ఢిల్లీ ప్రజల నమ్మకాన్ని సూచిస్తున్నాయని - బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఆప్ వంటి అవినీతి పార్టీని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**WAVES SUMMIT- ASHWINI VAISHNAW**

మొట్ట మొదటి 2025 WAVES సదస్సు భారత్ ను ప్రపంచానికే సృజనాత్మక శక్తి కేంద్రంగా నిలిపేందుకు సిద్ధం అవుతోందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. WAVES సమ్మిట్ ప్రపంచంలోని అగ్రశ్రేణి మీడియా CEOలు, వినోదం సృజనాత్మక రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి చేర్చుతుందని అన్నారు. అంతకుముందు - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ WAVES సలహా బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. కాగా మే 1 నుండి 4 వరకు ముంబైలో WAVES ప్రారంభ సమ్మిట్‌ను నిర్వహిస్తారు.

**NSD**

----------------------------

**HACKATHON**

వేవ్స్ -2025 సమావేశాలు, క్రియేట్ ఇన్ ఇండియా సంయుక్త సహకారంతో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఎక్స్ ఆర్ క్రియేటర్ హ్యాకథాన్ - ఢిల్లీ మీట్ అప్ ఇన్ నోయిడా పేరిట నిన్న ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా హ్యాకతాన్ జాయింట్ డైరెక్టర్ అశుతోష్ మొహలె మాట్లాడుతూ... వేవ్స్ -2025 లో భాగంగా అనేక పోటీలను ఏర్పాటు చేశామని, ఆవిర్భావిస్తున్న సాంకేతికల్లో యువతకు అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఇటువంటి నూతన రంగాల పట్ల యువత అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. Waves-2025 ఈ దిశగా అనేక అవకాశాల్ని కల్పిస్తోందని చెప్పారు.

**NSD**

----------------------------

**PM VISIT FRANCE, US**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుండి మూడు రోజుల పాటు ఫ్రాన్స్ లో పర్యటించనున్నారు. కృత్రిమ మేధా, రక్షణ, వ్యాపారం, వ్యూహాత్మక భాగస్వామ్య అంశాల గురించి ప్రధానమంత్రి చర్చలు జరుపుతారు. పర్యటనలో భాగంగా ప్యారిస్ లో జరిగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సుకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షత వహిస్తారు. ఫ్రాన్స్ పర్యటన ముగిసిన అనంతరం ప్రధానమంత్రి వాషింగ్టన్ లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశమవుతారు. సమావేశం సందర్భంగా వాణిజ్యం, రక్షణ

సహకారం, వలస చట్టాలు, తదితర అంశాల గురించి చర్చిస్తారు. ఇమ్మిగ్రేషన్ పట్ల మరింత సానుభూతితో వ్యవహరించాలని భారత్ విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది.

**NSD**

----------------------------

**KARNATAKA - ISRO**

భారత అంతరిక్ష కార్యక్రమం ఏ ఇతర దేశం సాధించలేని విధంగా - స్థిరమైన పురోగతిని సాధించిందని ఇస్రో చైర్మన్ - డాక్టర్ వి. నారాయణన్ అన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఏరో ఇండియా ఇంటర్నేషనల్ సదస్సు ప్రారంభోత్సవంలో డాక్టర్ నారాయణన్ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష కార్యక్రమం 1962లోనే ప్రారంభమైందని, మొదటి రాకెట్ ప్రయోగం 1975లో జరిగిందని చెప్పారు. అప్పటి నుండి భారత అంతరిక్ష కార్యక్రమం - అనేక మైలురాళ్లను అధిగమించిందని అన్నారు. 45 కిలోల ఉపగ్రహాన్ని ప్రయోగించడం నుంచి ప్రారంభమై ఈనాడు ఆరవ తరం ప్రయోగ వాహనాలు, ఉప వ్యవస్థలను అభివృద్ధి చేసిందని చెప్పారు. ఇస్రో ఇప్పటికి 100 ప్రయోగాలను పూర్తి చేసిందని, 35 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి తీసుకెళ్లిందని చెప్పారు. ఇప్పుడు ఇస్రో గగన్‌యాన్, చంద్రయాన్ 4, 5 ప్రయోగానికి సిద్ధమవుతోందని, 2028 నాటికి భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి, 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.

**NSD**

----------------------------

**MORN. LS SPEAKER BOOK FAIR**

ప్రజలు ముఖ్యంగా యువత మెరుగైన దృక్పథం, స్ఫూర్తి పొందేందుకు పుస్తక పఠనం అలవరుచుకోవాలని - లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 2025 ప్రపంచ  పుస్తక ప్రదర్శనలో రెండు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ ఓం బిర్లా... వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో - పుస్తకాలు జ్ఞానాన్ని పంచి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు అవుతాయని పేర్కొన్నారు. సవాళ్లను అధిగమించడానికి ప్రేరణ పొందడానికి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని స్పీకర్ యువతను కోరారు.

**NSD**

----------------------------

**DEFENCE- CONTRACT**

భారత నావికాదళం అవసరాల నిమిత్తం 11 అత్యాధునిక తీర ప్రాంత గస్తీ నౌకల నిర్మాణం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ భారత ఎలక్ట్రానిక్స్ సంస్థతో 642 కోట్ల రూపాయల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నౌకల నిర్మాణంలో కీలకమైన 28 ఇయాన్ 51 వ్యవస్థలను రక్షణ మంత్రిత్వ శాఖ కోనుగోలు చేయనుంది. ఎలక్ట్రో ఆప్టికల్, థర్మల్ ఇమేజర్ ఉపకరణాల ద్వారా లక్ష్యాల అన్వేషణ, గుర్తింపు వంటి వాటిని ఈ వ్యవస్థలు చేపడతాయి. ఈ ఒప్పందం రానున్న మూడేళ్లలో ఎంఎస్ఎంఈ లు సహా పరిశ్రమల్లో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించగలదని భావిస్తున్నారు. రక్షణ రంగంలో ఆత్మ నిర్భరత సాధన దిశగా ఇదొక కీలక అడుగు కాగలదు.

**NSD**

----------------------------

**ISRAEL - HOSTAGE RELEASE**

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి కొనసాగింపుగా హమాస్ ముగ్గురు ఇజ్రాయిల్ బందీలను విడుదల చేయడంతో ప్రతిగా ఇజ్రాయిల్ పెద్ద సంఖ్యలో పాలస్తీనా ఖైదీల విడుదల ప్రారంభించింది. గాజాలో హింసను తగ్గించే దిశగా అంతర్జాతీయ స్థాయి మధ్యవర్తుల కృషి వల్ల కాల్పుల విరమణ ఒప్పందం సాధ్యమయ్యింది. ఖైదీల విడుదల ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాల గానే చూడాలి తప్ప గాజా ప్రాంతం, హమాస్ ల పట్ల ఇజ్రాయిల్ విధానంలో మార్పుగా చూడరాదని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇక బందీల విడుదల పాలస్తీనా హక్కుల సాధన దిశగా చేస్తున్న కీలక ప్రయత్నమని హమాస్ తెలిపింది.

**NSD**

----------------------------

**CRICKET- 2ND ODI**

భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈ రోజు కటక్‌లోని బారాబతి స్టేడియంలో రెండవ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి వన్డేలో - భారత్ విజయం సాధించింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలి నొప్పి నుండి కోలుకుని, రెండవ వన్డే ఆడటానికి సిద్ధంగా ఉన్నాడని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ తెలిపారు.

**NSD**

----------------------------

**US -CITIZENSHIP**

అమెరికాలో సియాటిల్‌లోని న్యాయస్థానం ఉత్తర్వులతో అక్కడ వీసాలపై నివసిస్తున్న గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న భారతీయ విద్యార్థులు, నిపుణులకు పెద్ద ఉపశమనం కలిగింది. ఆ దేశంలో జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేయాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వును సియాటిల్ ఫెడరల్ న్యాయమూర్తి అడ్డుకున్నారు. ట్రంప్ ఉత్తర్వును తీవ్రంగా విమర్శిస్తూ న్యాయమూర్తి, రాజ్యాంగంతో "విధానపరమైన ఆటలు" ఆడటానికి ట్రంప్ చట్ట నియమాలను విస్మరిస్తున్నారని అన్నారు. ఆ దేశంలో వలసల అణిచివేతలో భాగంగా అమెరికా చట్టాన్ని మార్చడానికి అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మేరీల్యాండ్‌లోని ఒక ఫెడరల్ న్యాయమూర్తి మొదటి అడ్డుకట్ట వేశారు.

**NSD**

----------------------------

**VISHNU MP-I**
**09.02.2025**

**WAVES SUMMIT- ASHWINI VAISHNAW**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that the first World Audio Visual Entertainment Summit, WAVES 2025 is levelling up to make India the global content hub. In a social media post yesterday, Mr. Vaishnaw said, India is laying the foundation for becoming the creative powerhouse of the world. He added that the WAVES Summit will bring together the world's top media CEOs, biggest entertainment icons, and creative minds from across the globe.

Earlier, Prime Minister Narendra Modi held a meeting of the Advisory Board of WAVES on Friday. India will host the inaugural WAVES Summit in

Mumbai from May 1 to 4.

**<><><>CB/SUPARNA/0533 HRS**

**VISHNU MP-I**
**09.02.2025**
**MORN. LS SPEAKER BOOK FAIR**

Lok Sabha Speaker Om Birla has called upon people, especially young minds, to turn towards books for strength and inspiration. Launching two books at the ongoing New Delhi World Book Fair 2025, yesterday, Mr. Birla said books are the true guiding force in both personal and societal growth. He noted that books are the permanent records of knowledge, preserving ideas and legacies for future generations. The Speaker urged the youth to embrace books as a source of inspiration, motivation, and strength to overcome challenges.

**<><><> CB/SUPARNA/0351 HRS**

**PARAS EP-I**
**08.02.2025**

**FUR REV PM BJP ADDRESS**

**Prime Minister Narendra Modi today stated that Delhi will get world class urban infrastructure now. Addressing BJP workers at party headquarters in New Delhi, Mr Modi emphasised that NDA means good governance and development. He asserted that the youth born in the 21st century will now see BJP's good governance in Delhi for the first time.**

**(S/B PM MODI)**

**Prime Minister Modi said that today's Delhi assembly poll results are indicative of the trust the country has in BJP's double-engine government. He emphasised that the people of Delhi have made it clear that the real owners of Delhi are the people of Delhi. He further stated that Delhi is not just a city, but a mini India which lives the idea of 'Ek Bharat Shreshtha Bharat'. Mr Modi expressed satisfaction that every section of the society voted for BJP in large numbers. He pledged that every promise made to**

**Nari Shakti will be fulfilled and added that women voters have become BJP's shield.**

**Hitting out at Aam Aadmi Party, the Prime Minister claimed that the anti graft party turned out to be corrupt.** Mr Modi thanked Delhiites for imposing their trust on the party to take the national capital to newer heights.

**(S/B PM MODI)**

Addressing the gathering, BJP president JP Nadda said, the poll results of Delhi assembly elections show that Prime Minister Narendra Modi resides in the hearts of Delhiites. He stated that Mr Modi has changed country's politics. Mr Nadda claimed that people have rejected a corrupt party like AAP. He thanked the poeple of the national capital for the huge mandate and also hailed party workers.

**(S/B JP NADDA)**

**<><>Sumit/Akshit/Ph/Suparna/1941 hrs**

**PARAS EP-II 08-02-2025**

**CRICKET- 2ND ODI**

In Cricket, India will take on England in the second ODI of their three-match series at Barabati Stadium in Cuttack tomorrow. The match will start at 1:30 PM IST.

India have already won the first ODI in Nagpur and will look to extend their lead in the series.

Meanwhile, batting coach Sitanshu Kotak confirmed that star batter Virat Kohli has recovered from a sore right knee and is fit to play the second ODI against England. <><>

**JPG/NET/ 1900 HRS**

**PARAS : PAWAN EP-I 08.02.2025**

**KARNATAKA - ISRO**

The Indian Space Research Organisation Chairman Dr V Narayanan

today said that the Indian Space programme has seen steady progress at a timeline that no other country could achieve. Speaking at the inaugural of the Aero India International Seminar in Bengaluru today, Dr Narayanan pointed out that the Indian space programme started as late as 1962 and the first rocket launch was only in 1975. Since then the Indian Space programme has taken an upper trajectory with many milestones in its legacy. He pointed out that from launching a 45 kilo satellite to lower Earth orbit, India has today developed the sixth generation launch vehicles and sub systems. It has indigenously developed the rocket engine along with the cryogenic stage and mastered the use of liquid hydrogen as fuel in a very short span of time. ISRO has today completed 100 launches and it has taken 433 satellites of 35 countries to its designated orbit in outer space. India was successful in landing in the south pole of the Moon, something that no other country had achieved till then. The Chairman pointed out that ISRO was successful in reducing the speed of Chandrayaan 3 from 6077 kms per hour to zero speed in just 90 minutes and achieved the landing without a flaw. He said, now ISRO is getting ready for Gaganyaan, Chandrayaan 4 and 5 and setting up of Bharatiya Space station. He said that Indian astronauts will be sent to outer space by 2028 and the space station by 2035. The Chairman DRDO Dr Samir V Kamat, who spoke on the occasion, expressed a need to speed up the Certification process of design and platforms developed indigenously. He also stressed that MSMEs must have greater participation in the certification process and a method evolved for quicker validation of the designs and insertion of new technologies. The two day seminar is organised by the Centre for Military Airworthiness and Certification, CEMILAC of DRDO in association with the Aeronautical Society of India as a prelude to the Aero India show set to begin in Bengaluru on Monday. The theme of the seminar is Futuristic Aerospace Technologies: Challenges in Design Validation and Emerging trends in Futuristic Aerospace technologies and Military airworthiness and Certification: Challenges in Design and Testing.

**SUDHINDRA/BENGALURU/MAIL/1937 HRS**

**PARAS EP-II 08-02-2025**

**ISRAEL -HOSTAGE RELEASE**

Israel has begun releasing dozens of Palestinian prisoners after Hamas freed three Israeli hostages, marking the latest step in the ongoing ceasefire agreement in the Gaza Strip that took effect last month. This release is part of a broader arrangement under the ceasefire deal brokered by international mediators. The agreement, which aims to reduce violence in the region, has already led to a series of prisoner swaps, with both sides holding hostages or prisoners in the context of their broader political struggle. For those released, the moment marked a bittersweet return to their families, many of whom had been waiting for years. The Israeli government, in a statement, acknowledged the release of the prisoners as part of an effort to continue the de-escalation process, though officials emphasized that the release of Palestinian prisoners should not be seen as an overall shift in Israel's policy toward the Gaza Strip and Hamas. Hamas, for its part, has maintained that the exchange of prisoners is a crucial step in addressing longstanding grievances and advancing the cause of Palestinian rights.

**PARAS EP-I 08.02.2025**

**DEFENCE- CONTRACT**

Ministry of Defence today signed a contract with Bharat Electronics Limited for procurement of 28 EON-51 systems for 11 New Generation Offshore Patrol Vessels and three Cadet Training Ships for the Indian Navy. The contract will cost over 642 crore rupees. EON-51 is an Electro Optical Fire Control System which provides search, detection and classification of targets using Electro Optical and Thermal Imagers devices. This move will help generate employment opportunities over a period of three years and encourage active participation of various Indian industries including MSMEs. It is also expected to significantly contribute to the Government's efforts to achieve Aatmanirbharta in defence.

**ASONUO/1823 hrs**

**HACKATHON**

The Information and Broadcasting Ministry today organised the XR Creator Hackathon—Delhi meetup at Noida. The Ministry of I&B, in association with

WAVES-2025 and the Create in India Challenge, has organised the XR Creator Hackathon—Delhi Meetup. Speaking at the Hakothan, Joint Director Ashutosh Mohle has said various competitions are being held as part of WAVES-2025, like the XR Creator Challenge. He said this will enhance prospects for youngsters in the upcoming technologies in the country in the years to come. He said the awareness about the rising industries and unlimited opportunities is spreading through various platforms of WAVES 2025.

**US -CITIZENSHIP**

In a big relief for Indian students and professionals living in the United States on visas and awaiting green cards, a federal judge in Seattle has indefinitely blocked US President Donald Trump's executive order that seeks to end birthright citizenship. Slamming the order, the court reportedly said Mr Trump is trying to skirt the rule of law to play "policy games" with the Constitution. US District Judge John Coughenour's preliminary injunction is the second major legal blow to US President Trump's efforts to alter the US law as part of a broader immigration crackdown after a federal judge in Maryland issued a similar ruling.

The judge noted that the Constitution is not something with which the government can play policy games .He emphasized If the government wants to change the exceptional American grant of birthright citizenship, it needs to amend the Constitution itself.

**FRANCE-PM VISIT**

Prime Minister Narendra Modi is set to embark on a crucial visit to France and the United States from Monday, focusing on artificial intelligence, defense, trade, and strategic partnerships. In Paris, he will co-chair the AI Action Summit with French President Emmanuel Macron, where discussions will center on ethical AI governance and global regulatory frameworks. Defense cooperation, and economic ties will also be high on the agenda. A special visit to Marseille will see the Prime Minister paying tribute to Indian soldiers in Mazargues War Cemetery, who fought in World War I and inaugurating a new Indian consulate to deepen diplomatic outreach.

From France, the Prime Minister will head to Washington for his first meeting with US President Donald Trump since his second-term inauguration in January this year. Our correspondent reports that the bilateral talks will cover trade, defense collaboration, and the immigration issues, with India expected to push for a more structured and humane approach to immigration concerns.